www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక : 256 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 5 శుక్రవారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 256 | Rangareddy | Editor : Yela.Purushotham | 5 Friday, December 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- పార్టీ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో సమావేశమైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- కాంగ్రెస్ మద్దతు దారులను సర్పంచులుగా గెలిపించాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం



**రాజేంద్రనగర్,డిసెంబర్4 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు కాంగ్రెస్ మద్దతుదారులుగా పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నేపథ్యంలో గురువారం నాడు పార్టీ సీనియర్ నేత కోడిగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తా, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ జహంగీర్ ఖాన్,వై. కుమార్, మేకల వెంకటేష్ ముదిరాజ్, పగడాల లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల కవితా ప్రసాద్, మాజీ ఎంపీటీసీలు కట్ట సంతోష్ గౌడ్, శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నేత సురేష్, శివాజీ తదితర నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భం గా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... శంషా బాద్ మండలం లోని వివిధ గ్రామపం చాయతీలో పార్టీ మద్దతుదారులుగా బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకో వాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను పంచాయతీ ఎన్నికల్లో గెలిపిం చుకోవాలని ఆయన నేతలకు సూచించారు. సమిష్టిగా కృషి చేస్తే పంచాయతీ ఎన్నికల్లో తిరుగులేదని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు.

## బడంగ్ పేట్ మున్సిపల్‌ను చార్మినార్ జోన్‌లో విలీనం చేయకూడదు

**GHMC కమిషనర్ గారికి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు.**



**బడంగ్పేట్ డిసెంబర్ 4 (నగరనిజం)** శివారు పురపాలక సంఘాలను, నగర పాలక సంస్థలను జి.హెచ్.ఎం.సి. లో విలీనం చేసే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం వారు విడుదలచేసిన రాజ శాసనాన్ని అమలుచేస్తూ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ సంచాలకులు జారీ చేసిన ఉత్తర్వులలో బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ ను చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ జి.హెచ్.ఎం.సి. ఎల్.బి. నగర్ జోన్ కు దగ్గరగా ఉంటే, ఈ నగర పాలక సంస్థను సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న చార్మినార్ జోన్ లో కలపడం అశాస్త్రీయం. చక్కటి రవాణా వ్యవస్థ ఉంది, కేవలం 15 నిమిషాలలో చేరుకోగలిగిన ఎల్.బి. నగర్ జోన్ లో విలీనం చేయకుండా నిరంతరం తీవ్ర ట్రాఫిక్ రద్దీ తో కష్టపడే చార్మినార్ జోన్లోకి విలీనం చేయడం బాధాకరం. ఈ మేరకు బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రజల తరుపున, పౌర సంఘాల తరుపున బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ ను చార్మినార్ జోన్ లో కాకుండా ఎల్.బి.నగర్ జోన్ లో విలీనం చేయాలని జిహెచ్ఎంసి కార్యాలయంలో సంచాలకులకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. 2009 లో మహేశ్వరం నియోజకవర్గం ఏర్పడినప్పుడు కూడా, అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న చంపాపేట, కర్మన్ ఘాట్, హస్తినాపురం డివిజన్లను కాదని, నియోజకవర్గానికి దూరంగా ఉండే సరూర్ నగర్, రామకృష్ణాపురం డివిజన్లను ఈ నియోజకవర్గ పరిధిలోకి తెచ్చారు. ఒక శాస్త్రీయ పద్ధతిని పాటించకుండా, సంబంధిత ప్రాంత ప్రజా ప్రతినిధులను, పౌర సమాజ ప్రతినిధులను ఏ మాత్రం సంప్రదించకుండా ఆనాడు నాలుగు గోడల మధ్య తీసుకొన్న నిర్ణయం ఎవరికి ఎంత వరకు ప్రయోజనం చేకూరుస్తుందనే విషయం అప్పటి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఇప్పటి శాసనసభ్యురాలికే తెలుసు. భా.రా.స. పార్టీ, కాంగ్రెస్ పార్టీ రెండూ ఒక నాణానికి రెండు వైపులా ఉన్నాయిఅనడానికి ఈ విలీన ప్రక్రియ ఒక ఉదాహరణ.మహేశ్వరం నియోజకవర్గాన్ని పూర్తిగా ఒక వర్గ ప్రజలతో నింపేసి, శాశ్వతంగా వారికి మరియు వారి వారసులకు పెట్టని కోటగా ఉండాలనే ఆలోచన లో భాగంగా మహేశ్వరం శాసనసభ్యురాలు ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. మహేశ్వరం నియోజక వర్గం ప్రజలు ఆమె చేసే ప్రతి పనిని గమనిస్తున్నారని, భవిష్యత్తులో ప్రజలను మరింత చైతన్యవంతులను చేసి, ఆమె కోట గోడలు బద్దలు కొడతామని హెచ్చరిస్తు న్నాము. కాబట్టి, మీకు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలపై ఏ మాత్రం కనీస గౌరవం ఉన్నా బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ ను చార్మినార్ జోన్ లో కాకుండా ఎల్.బి.నగర్ జోన్ లో విలీనం చేసే విధంగా మేము చేస్తున్న ఈ ప్రయత్నానికి మద్దతు పలకాలని లేని యెడల బిఆర్ఎస్ పార్టీకి, అధికార కాంగ్రెస్ పార్టీకి ఉన్న చీకటి ఒప్పందాలను మా నిరసనల ద్వారా ఎండ కడతామని తెలియచేస్తున్నాము. ఈ సందర్భంగా జి.హెచ్.ఎం.సి. సంచాలకులను కలిసినవారిలో బి.జె.పి పార్టీ బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ క్లస్టర్ 1 అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణ రెడ్డి, క్లస్టర్ – 2 అధ్యక్షులు రామిడి వీర కర్ణా రెడ్డి, సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి ప్రవీణ్ గౌడ్ దేశపాక జగన్ పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి.. ఆశీర్వదించండి...




- గౌతాపూర్ లో ఒకటి, రెండు, మూడు వార్డులలో జోరుగా ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి సుజాత గౌడ్
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటితో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి..

**నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4:::** స్థానిక సంస్థల ఎన్నికలలో తనకు అవకాశం ఇచ్చిసర్పంచ్ గా గెలిపించి.. ఆశీర్వదించాలని వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం గౌతాపూర్ సర్పంచ్ అభ్యర్థి సుజాత గౌడ్ అన్నారు. గురువారం గౌతపూర్ గ్రామంలోని ఒకటి, రెండు, మూడు వార్డులలో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి సుజాత గౌడ్ , మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, మహిళా బిఆర్ఎస్ నాయకురాలు శకుంతల ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికై అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటితో గెలిపించాలని ఓటర్లకు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ గా తనకి అవకాశం ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో బోయిని రాజు, బాలప్ప, దస్తప్ప, షబ్బీర్, బాలపోళ్ల రాజు, నడిమింటి వెంకటేష్, సమీర్, శంకర్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





## ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వరంలో 40వ రోజు నిత్యాఅన్నదానం, పడి పూజ





- అన్నదాత , పడిపూజ ప్రభులు కొమురవెల్లి శంకర్ రెడ్డి జయమ్మ, ఎం.ఆనంద్ సౌజన్య కుటుంబ సభ్యులు, దంపతులు

మన్సూరాబాద్, డిసెంబర్ 4, (నగరనిజం) మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

## జిల్లాను సర్వనాశనం చేయడానికి సంకల్పించిన కాంగ్రెస్


- తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలు చార్మినార్ జోన్ లో కలపడం దుర్మార్గం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- తుగ్లక్ నిర్ణయాలను తిప్పికొట్టేలా ప్రజా ఉద్యమం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) :** రంగారెడ్డి జిల్లాను సర్వనాశనం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేయరాదని ఒకవైపు జిల్లా ప్రజలు ఉద్యమిస్తుంటే దానికి విరుద్ధంగా ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు వెలువరించడాన్ని ఆయన తప్పుబట్టారు. అదికూడా తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలను ఏకంగా చార్మినార్ జోన్ పరిధిలోకి చేర్చడం తలతిక్క చర్య అని విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా ఆస్తుల మీద, ఆదాయం మీద కన్నేసిన ప్రభుత్వ పెద్దలు జిల్లా ప్రజల భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించడం లేదని ఆరోపించారు. తుక్కుగూడ మున్సిపాలిటీని ఎల్బీనగర్ జోన్ లో చేర్చి, దానికి సమీపంలో ఉన్న తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలను చార్మినార్ లో కలపడం తుగ్లక్ పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు. జిల్లా అస్థిత్వాన్ని దెబ్బతీయడానికి, జిల్లా ప్రజల మీద కక్ష తీర్చుకోవడానికి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే అస్తవ్యస్త నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని లేదంటే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, తదితరులున్నారు.




## దీప్తిశ్రీ నగర్లో అయ్యప్ప స్వామి పూజ ఘనంగా నిర్వహణ





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4 (నగర్ నిజాం ప్రతినిధి):** మియాపూర్ దీప్తిశ్రీ నగర్లో గురువారం అయ్యప్ప స్వామి భక్తుడు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజ ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యాడు. స్వామివారికి పూజలు అర్పించి, నిర్వాహకులను అభినందించాడు. పూజ అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, స్వామివారి ఆశీస్సులు పొందారు.

## తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలను ఎల్బీనగర్ జోన్‌లో కలపాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతల వినతి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) :** తుర్కయంజాల్, ఆదిభట్ల మునిసిపాలిటీలను చార్మినార్ జోన్ లో కాకుండా ఎల్బీనగర్ జోన్ లో కలపాలని తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీల కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలు ఎల్బీనగర్ జోన్ కి భౌగోళికంగా దగ్గరగా ఉన్నాయని తెలిపారు. కావున పరిపాలన సౌలభ్యం కోసం చార్మినార్ జోన్ లో కాకుండా ఎల్బీనగర్ జోన్ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ సీఎస్, జీహెచ్ఎంసి కమిషనర్, తదితరులకు లేఖలు రాసినట్లు తెలిపారు. తప్పకుండా ప్రజలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్, పొట్టి ఐలయ్య, గౌని బాలరాజ్ గౌడ్, మేతరి దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకుల్‌లో కోటేశ్వర్ గౌడ్‌ను సర్పంచ్‌గా గెలిపించండి





- పీసీసీ నేత సానెం శ్రీనివాస్ గౌడ్
- పాలమాకుల్ లో గడపగడపకూ సానెం శ్రీనివాస్ గౌడ్ ,రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ ప్రచారం
- పాలమాకుల్ సర్పంచ్ గా కాంగ్రెస్ నేత కోటేశ్వర్ గౌడ్ ను గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి

**రాజేంద్రనగర్,డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల్ గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ విస్తృతంగా పర్యటించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కోటేశ్వర్ గౌడ్ తో పాటు వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోటేశ్వర్ గౌడ్ తో కలిసి వారు ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు గురువారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాలమాకుల్ లో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని సానెం శ్రీనివాస్ గౌడ్, జెల్లపల్లి నరేందర్ విజ్ఞప్తి చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, మౌలిక సదుపాయాలు సమకూరాలన్నా గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ గా, వార్డు సభ్యులుగా ఓటు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. పాలమాకుల్ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ నేత కోటేశ్వర్ గౌడ్ ను ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సానెం శ్రీనివాస్ గౌడ్, జెల్లపల్లి నరేందర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, అక్రం ఖాన్, బొబ్బిలి ఉమామహేశ్వర్ ముదిరాజ్, దయానంద్, గండిగూడ మహేందర్ ముదిరాజ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘన వైభవంగా నిర్వహించారు


- ముఖ్య అతిథులుగా యలమంచి ఉదయ్ కిరణ్, బండి రమేష్
- భక్తులు, ప్రముఖులు భారీగా హాజరు
- పవిత్ర వాతావరణంలో అన్నదాన సేవా కార్యక్రమం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4 (నగర్ నిజాం ప్రతినిధి)** మియాపూర్: మియాపూర్‌లో ఈరోజు అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించబడింది. భక్తులు, ప్రముఖులు, స్థానిక రాజకీయ నేతలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకకు ఆధ్యాత్మిక వైభవాన్ని చేకూర్చారు. వేదిక మొత్తం "స్వామి శరణం అయ్యప్ప" నినాదాలతో నిండిపోయి, ఉత్సాహభరిత ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. భక్తులు శ్రద్ధగా పూజల్లో పాల్గొని, అన్నదాన సేవలో వృద్ధులు, పేదలు, భక్తులు స్వామివారి ఆశీర్వాదం పొందే అవకాశం కలిగించారు. ముఖ్య అతిధులు:రాచమల్ల ఓం ప్రకాశ్ మరియు కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో బండి రమేష్, బాలకృష్ణ, నాగుల్ పటేల్, రాచమల్ల కృష్ణ పటేల్, వీరేంద్ర గౌడ్, రాచమల్ల భాస్కర్ గౌడ్, రామకృష్ణ గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, గోపాల్, గోకినేపల్లి రమేష్, కామినేని వాసు తదితరులు పాల్గొని వేడుకకు వైభవాన్ని చేకూర్చారు. భక్తుల అభిప్రాయం:భక్తులు మరియు నిర్వాహకులు కార్యక్రమం సజావుగా, భక్తితో నిర్వహించబడినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వేడుక మియాపూర్ ప్రాంతంలో ఆధ్యాత్మికత, సమాజ సేవ, సమన్వయ విలువలను ప్రతిబింబించే విధంగా నిలిచింది.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు పట్టం కట్టండి


- రాష్ట్ర కాంగ్రెస్ నేత రాచమల్ల సిద్దేశ్వర్
- పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన అధ్యక్షుడు సిద్దేశ్వర్ పిలుపు



**రాజేంద్రనగర్,డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి):** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల సిద్దేశ్వర్. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కాల్ దిస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. గడిచిన రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోందని సిద్ధేశ్వర్ గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటికీ చేరుతున్నాయని చెప్పారు. హైదరాబాద్ సహా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ సర్పంచుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించి వారికి బిల్లులు చెల్లించకుండా ఆర్థిక ఇబ్బందులు సృష్టించిందని రాచమల్ల సిద్దేశ్వర్ విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చాలా మంది సర్పంచులు తాము చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు రాక అప్పుల పాలయ్యారని, అప్పుల బాధలు భరించలేక కొందరైతే ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గూడు లేని ప్రతినిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇవ్వడం జరిగిందని రాచమల్ల సిద్దేశ్వర్ వివరించారు. పదేళ్లపాటు అధికారంలో కొనసాగిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆయన ధ్వజమెత్తారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడి లో పెట్టడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు. మరోవైపు ఇప్పటికే రైతులకు రెండు లక్షల రుణమాఫీ తోపాటు వడ్లకు బోనస్, ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని రాచమల్ల సిద్దేశ్వర్ చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకుంటే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని సిద్ధేశ్వర్ అభిప్రాయపడ్డారు.

# దోశలు వేస్తూ.... వంగి వంగి దండాలు పెడుతూ

- శంషాబాద్ లోని నర్ఖూడ లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్ వినూత్న ప్రచారం




**రాజేంద్రనగర్,డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్ఖూడ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం శేఖర్ యాదవ్ వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. హెూటల్స్ కు వెళ్లి దోషలు వేయడంతో పాటు గడప గడపకూ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ సర్పంచ్‌గా ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక వైపు ర్యాలీలు.... మరోవైపు ఇంటింటికి వెళ్లి ఓట్ల కోసం ప్రాధేయ పడుతుండడంతో నర్ఖూడ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ నర్ఖూడ సిట్టింగ్ ఉప సర్పంచ్ గా పదవి బాధ్యతలు నిర్వర్తిం చారు. అయితే ప్రస్తుతం నర్ఖూడ సర్పంచ్ పదవి బీసీ జనరల్ కావడంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచన మేరకు ఆయన సర్పంచ్ బరిలో దిగారు. సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన గడ్డం శేఖర్ యాదవ్ కు ఎందుకలా అధికారులు ఉంగరం గుర్తును కేటాయించారు. దీంతో ఉంగరం గుర్తుతో ప్లే కార్డులు తయారు చేయించిన సర్పంచ్ అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్.... వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో పాటు మందీ మార్బలంతో ఉదయం లేచింది మొదలు సాయంత్రం వరకు గల్లీ గల్లీని చుట్టేస్తున్నారు. హెూటల్స్ వద్దకు వెళ్ళినప్పుడు దోషలు వేస్తూ ఓట్ల కోసం ప్రాధేయపడుతున్నారు. మరోవైపు గ్రామంలోని వీధి వీధినా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటున్న గడ్డం శేఖర్ యాదవ్.... కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ స్థానానికి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రాధే పడుతున్నారు. గురువారం నాడు నర్ఖూడ గ్రామంలోని వివిధ బస్తీల్లో భారీ ఊరేగింపుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు గడ్డం శేఖర్ యాదవ్. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ నేతలు నీరటి తన్విరాజు ముదిరాజ్ (మండల్ మాజీ జెడ్పిటిసి), బంగారం కుమార్, గౌతమి అశోక్ (మాజీ ఎంపిటిసి),గడ్డం శ్రీకాంత్ యాదవ్ తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తొండుపల్లి బిల్ కలెక్టర్ రాజశేఖర్ అవినీతిపై విచారణ జరిపించండి





- **శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు కు ఫిర్యాదు చేసిన తొండుపల్లి నేతలు**
- **ఇందిరమ్మ కాలనీలో భూ కబ్జాదారులతో బిల్ కలెక్టర్ రాజశేఖర్ కుమ్ముకై అక్రమాలకు పాల్పడ్డాడని ఫిర్యాదు**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి ఇందిరమ్మ కాలనీలో భూ కబ్జాదారులతో కుమ్ముక్కై అక్రమాలకు పాల్పడ్డ బిల్ కలెక్టర్ రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీలకు చెందిన స్థానిక నేతలు కమీషనర్ సుమన్ రావుకు ఫిర్యాదు చేశారు. రాజశేఖర్ 15 ఏళ్లుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ భూముల కబ్జాలకు పాల్పడే అక్రమార్కులతో చేతులు కలిపి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నాడని వారు కమీషనర్ సుమన్ రావు కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్ముగంటి అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్, స్థానిక నేతలు పెదిరిపాటి సుధాకర్ గౌడ్, దొడ్డే నరసింహ, రాచమల్ల రాజు, సూపర్ అశోక్ తదితర గ్రామస్తులు గురువారం నాడు శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ సుమన్ రావు ను కలుసుకున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో ప్రస్తుతం బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న రాజశేఖర్ గతంలో గ్రామపంచాయతీ వ్యవస్థనుండి ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నాడని వారు కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. 15 ఏళ్లుగా ఒకే చోట విధులు నిర్వర్తిస్తున్న బిల్ కలెక్టర్ రాజశేఖర్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని వారు కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా తొండుపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఖాళీగా ఉన్న ఇందిరమ్మ ప్లాట్లను కొంతమంది అక్రమార్కులు తప్పుడు పత్రాలు సృష్టించి ను ఆక్రమించుకున్నారని, బిల్ కలెక్టర్ రాజశేఖర్ తో కలిసి ప్రభుత్వం ప్లాట్ల కబ్జాలకు పాల్పడుతున్నారని వారు కమీషనర్ దృష్టికి తీసుకొచ్చారు. తప్పుడు పత్రాలతో ఆక్రమించుకున్న ఇందిరమ్మ ప్లాట్లను అమాయకులకు అంటగట్టి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారనితొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్ముగంటి అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్, స్థానిక నేతలు పెదిరిపాటి సుధాకర్ గౌడ్, దొడ్డే నరసింహ, రాచమల్ల రాజు, సూపర్ అశోక్ కమీషనర్ సుమన్ రావుకు ఫిర్యాదు చేశారు.

### అక్రమ ప్లాట్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించిన బిల్ కలెక్టర్ రాజశేఖర్

తొండుపల్లి ఇందిరమ్మ కాలనీలో తప్పుడు పత్రాలు సృష్టించి ఇందిరమ్మ ప్లాట్లను ఆక్రమించుకోవడమే కాకుండా ఆక్రమించుకున్న ప్లాట్లకు బిల్ కలెక్టర్ రాజశేఖర్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాడని తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్ముగంటి అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్, స్థానిక నేతలు పెదిరిపాటి సుధాకర్ గౌడ్, దొడ్డే నరసింహ, రాచమల్ల రాజు, సూపర్ అశోక్ కమీషనర్ సుమన్ రావుకు ఫిర్యాదు చేశారు. అటు రెవెన్యూ అధికారులు, ఇటు మున్సిపల్ అధికారులను తప్పుదోవ పట్టించి భూకబ్జాదారులతో కుమ్మకై రాజశేఖర్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డాడని వారు కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ కు సైతం ఫిర్యాదు చేయడం జరిగిందని వారు కమీషనర్ దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో బిల్ కలెక్టర్ రాజశేఖర్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు కమీషనర్ సుమన్ రావు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో బుధవారం అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. కొట్టముల శ్రీశైలం లక్ష్మి దంపతులు, వారి కుమారుడు బన్నీ కన్నేస్వామి ఆధ్వర్యంలో ఈ పవిత్ర కార్యక్రమం జరిగింది. గురుస్వామి వేణుగోపాల్ రవీందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ మహా పడిపూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప భక్తి గీతాలు, హరివిల్లు ధ్వనులతో పరిసర ప్రాంతమంతా స్వామియే శరణం అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది. భక్తుల ఉత్సాహభరిత గీతాలతో కార్యక్రమాన్ని రక్తికట్టించారు. ఈ పూజా కార్యక్రమం గ్రామస్తులకు ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని, సామూహిక భక్తి ప్రపూర్ణతను అందించింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

### ఎత్‌బార్‌పల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఫైమిద పాషా



మొయినాబాద్ 04 డిసెంబర్(నగర నిజం): సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎత్‌బార్‌పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఫైమిద పాషా అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని ఎత్‌బార్‌పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఫైమిద పాషా గురువారం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని.. వాటన్నింటినీ సర్పంచ్గా గెలుపొందిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో అంతర్గత రోడ్లు, అండర్గ్రౌండ్ డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను ప్రభుత్వ శాఖల నుంచి రాబడతామన్నారు. గ్రామ అభివృద్ధికోసం పనిచేసే తనకు గ్రామస్తులంతా సహకరించి ఓటు వేసి గెలిపించాలన్నారు. గ్రామ ప్రజలంతా తనవెంటే ఉన్నారని.. ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సర్పంచ్గా ఎన్నికైన తరువాత ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలన్ని పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులన్ని పూర్తిచేయిస్తామన్నారు.

## ఉప్పరిగూడ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బోసుపల్లి శ్రీవేణి నందకుమార్ నామినేషన్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బోసుపల్లి శ్రీవేణి నందకుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలోని వెంకటేశ్వర ఆలయం నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీతో వచ్చి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా శ్రీవేణి నందకుమార్ మాట్లాడుతూ... ఉప్పరిగూడ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బూడిద నర్సింహ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి గల్లంతు

- **జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**



**నగర నిజం, జవహర్ నగర్, 04-12-2025:**జవహర్ నగర్ పరిధి రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉన్న దండిగా రమేశ్ అనే వ్యక్తి గల్లంతైన ఘటనపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తన భర్త రమేశ్ గత మూడు నెలలుగా పనిలేక ఇంట్లోనే ఉంటున్నాడని భార్య దండిగా శ్రావంతి తెలిపింది. అయితే తేదీ 02-12-2025 సాయంత్రం సుమారు 4:30 గంటలకు గబ్బిలాలపేటకు వెళ్లి వస్తానని బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తెలిపింది.ఇంటికి రాకపోవడంతో బంధువులకు తెలియజేసి తెలిసిన ప్రాంతాలన్నీ వెతికినా ఎలాంటి సమాచారమూ దొరకలేదని కుటుంబం పేర్కొంది.

**గల్లంతైన వ్యక్తి వివరాలు:**పేరు: దండిగా రమేశ్, వయసు: 32 సంవత్సరాలు, ఉన్నతం: సుమారు ఆరు అడుగులు, చర్మం: గోధుమ వర్ణం, ధరించిన దుస్తులు: నీలం రంగు చొక్కా జీన్స్ ప్యాంటు,భాష: తెలుగుఎవరైనా రమేశ్ గురించి సమాచారాన్ని గమనించినట్లయితే సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో.వ్యక్తి అదృశ్యం



**నగర నిజం, జవహర్ నగర్, 04-12-2025:** జవహర్ నగర్ పరిధి బాలాజీ నగర్ సంతోష్ నగర్ లో నివసిస్తున్న ఎం.డి. పాషా అనే వ్యక్తి గల్లంతైన ఘటనపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఫిర్యాదుదారు అరీఫా ఇచ్చిన వివరాల ప్రకారం మూడేళ్ల క్రితం తనకు పాషాతో వివాహం జరిగింది. వివాహం జరిగిన మూడు నెలల తరువాత నుంచి ఇంట్లో తగాదాలు పెరిగి మానసిక శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆమె తెలిపింది.గత నెల 24-10-2025 ఉదయం సుమారు 6 గంటలకు ఆక్టివా స్కూటీ టిఎస్08హెచ్టి9204 పై లాలాగూడకు తండ్రిని కలుస్తానని చెప్పి ఇంటినుంచి వెళ్లి తిరిగి రాలేదని కుటుంబం పేర్కొంది. ఫోన్ కాల్స్ చేసినా అందుబాటులో లేకపోవడంతో తెలిసినప్రాంతాల్లో వెతికినా ఎలాంటి సమాచారం దొరకలేదని తెలిపారు.

**గల్లంతైన వ్యక్తి వివరాలు:**పేరు: ఎం.డి. పాషావయసు: 39 సంవత్సరాలు ఉన్నతం: ఐదు అడుగులు, చర్మం: తెలుపు వర్ణం,ధరించిన దుస్తులు: తెలుపు చొక్కా నల్ల ప్యాంటు, తెలుసు భాషలు: తెలుగు ఉర్దూ హిందీ, ఎవరైనా పాషా గురించి సమాచారం గమనించినట్లయితే సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కొత్త యాదగిరి రెడ్డి కి మద్దతుగా సర్పంచ్ బరి నుంచి తప్పుకున్న వెంకటేష్ చారీ





- **వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరి రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మల్కారం సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన వెంకటేష్ చారీ కాంగ్రెస్ మద్దతుతో సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న కొత్త యాదగిరి రెడ్డికి మద్దతుగా పోటీ నుండి తప్పుకున్నారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటున్నట్లు వెంకటేష్ చారీ ప్రకటించారు. వెంకటేష్ చారీ గతంలో మల్కారం గ్రామ సర్పంచ్ గా పని చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి సర్పంచ్ పదవి జనరల్ స్థానంగా నిర్ణయించారు. దీంతో కొత్త యాదగిరి రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ వెంకటేష్ చారీ సైతం సర్పంచ్ స్థలానికి బరిలో నిలిచారు. ఈ మేరకు నామినేషన్ దాఖలు చేశారు. అయితే కొత్త యాదగిరి రెడ్డి విజ్ఞప్తి మేరకు వెంకటేష్ చారీ ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు వెంకటేష్ చారీ తన నామినేషన్ను ఉపసంహరించుకున్నారు.

### వెంకటేష్ చారీకి కృతజ్ఞతలు తెలిపిన కొత్త యాదగిరి రెడ్డి

తన విజ్ఞప్తి మేరకు ఎన్నికల బరిలో నుంచి తప్పుకున్న మల్కారం మాజీ సర్పంచ్ వెంకటేష్ చారీ కి సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరిరెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. ఈ మేరకు గురువారంనాడు ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకొని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్త మాధవి, మాజీ ఉపసర్పంచ్ లలిత జంగయ్య యాదవ్, తదితర స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అంబికా కాలనీలో ఘనంగా 'దక్షిణ మూర్తి అయ్యప్ప సేవ సమితి' 36వ మహా పడి పూజ మహోత్సవం

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4 (నగర్ నిజాం ప్రతినిధి):**స్వామిఅయ్యప్ప.. శరణం అయ్యప్ప.. అంటూ భక్తి నినాదాలతో అంబికా కాలనీ ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. 'దక్షిణ మూర్తి అయ్యప్ప సేవ సమితి - భక్త మండలి' ఆధ్వర్యంలో బాలానగర్ పరిధిలో బుధవారం రాత్రి 36వ మహా పడి పూజా మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గురుస్వామి అల్లంశెట్టి లక్ష్మీనారాయణ స్వామి ప్రధాన ఆధ్వర్యం





వహించారు. కేరళ సంప్రదాయ పద్ధతిలో దీపాల కాంతులతో, పుష్పాలతో అలంకరించిన వేదికపై మహా పడి పూజ కన్నుల పండుగగా సాగింది. "హర హర సుతన స్వామియే శరణం అయ్యప్ప శరణం " అంటూ భక్తులు అయ్యప్ప స్వామిని స్మరించగా అంబికా కాలనీ వీధులు భక్తి నినాదాలతో మారుమోగాయి. వివిధ ప్రాంతాల నుండి సుమారు 300 మందికి పైగా అయ్యప్ప భక్తులు హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు దైవ ప్రసాదాలు, అల్పాహార బిక్ష వడ్డించబడింది. ఈ సందర్భంగా గురుస్వామి అల్లంశెట్టి లక్ష్మీనారాయణ స్వామి మాట్లాడుతూ"అయ్యప్ప స్వామి కృపాకటాక్షం అందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో నిండిపోవాలని కోరుకుంటున్నాను. అయ్యప్ప స్వామి ఆరాధన అంటే పరమశివుని సాక్షాత్కారం" అని భక్తులకు ఆశీస్సులు అందించారు. భక్త మండలి సభ్యులు, సేవాసమాజం సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.



## నాలుగో వార్డ్ బుగ్గ ప్రభాకర్ ఏకగ్రీవం- ఘన సన్మానం



**షాద్ నగర్, 4 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామంలో నాలుగో వార్డ్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సందర్భంగా గ్రామస్తులు బుగ్గ ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బుగ్గ శ్రావణ్, బుగ్గ ప్రకాష్, బుగ్గ శంకర్, బుగ్గ జంగయ్య పాల్గొని అభినందనలు తెలియజేశారు. గ్రామం అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారంతో పని చేస్తానని బుగ్గ ప్రభాకర్ పేర్కొన్నారు.

## వెంకమ్మగూడలో బీఆర్ఎస్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ ఇంటింటి ప్రచారం వేగం





**షాద్ నగర్, 4 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో బీఆర్ఎస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ ప్రచారం వేగం పెంచారు. ఉంగరం గుర్తుకే మన ఓటు అంటూ గ్రామంలో ఇంటింటా తిరిగి ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా మాట్లాడిన అశోక్ వెంకమ్మగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుకున్నారు. పదవులు ఉన్నా లేకపోయినా ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు సేవలు చేశానని తెలిపారు. సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ సర్పంచ్ అభ్యర్థి బండి రాజు ముదిరాజ్ ఇంటింటి ప్రచారం వేగం



**షాద్ నగర్, 4 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండలంలోని బుగ్గోనీగూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బండి రాజు ముదిరాజ్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజల మద్దతు కోరుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని బండి రాజు ముదిరాజ్‌కు మద్దతు ప్రకటించారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతులు, శుద్ధి నీరు, కాలువలు, రహదారుల అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రచార బృందానికి స్వాగతం పలికారు.

# మల్కారం అభివృద్ధి కోసం అవకాశం ఇవ్వండి





- **కొత్త యాదగిరిరెడ్డి**
- **మల్కారంలో భారీ ఊరేగింపుతో గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి యాదగిరి రెడ్డి**
- **ఎన్నికల ప్రచారానికి భారీగా తరలివచ్చిన మహిళలు**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మల్కారం గ్రామ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తనకు అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కొత్త యాదగిరిరెడ్డి భరోసా ఇచ్చారు. గతంలో తల భార్య కొత్త మాధవి సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన ప్రజలకు వివరించారు. శంషాబాద్ మండలం లోని మల్కారం సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో దిగిన కొత్త యాదగిరి రెడ్డి గురువారం నాడు మల్కారంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలతో కలిసి భారీ ఊరేగింపుగా బయలుదేరిన యాదగిరి రెడ్డి.... బస్తీల్లో ఇంటింటికి వెళ్లి ఓట్ల కోసం ప్రాధేయపడ్డారు. ఎన్నికల గుర్తు అయిన బాల్ ను చేతిలో పట్టుకొని గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గతంలో తన భార్య సర్పంచ్ గా ఉన్నప్పుడు మల్కారం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు, గ్రామపంచాయతీకి సొంతభవనం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని యాదగిరి రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ గా ఈసారి ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే మల్కారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కొత్త యాదగిరిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈసారి ఎన్నికల్లో బాల్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపించాలని ఆయన ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్కారం మాజీ సర్పంచ్ కొత్త మాధవి యాదగిరిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లలిత జంగయ్య యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటేష్, శంషాబాద్ మాజీ కౌన్సిలర్ జీ వై ప్రభాకర్, పంచాయతీ మాజీ సభ్యులు కుంచె రమాదేవి, గుడిమల్ల స్వాతి, నీరటి జయశ్రీ, ఇటికపల్లి రవి,కొత్త సంజీవరెడ్డి, రోహిత్ కుమార్, బాకారం శివ, రవికుమార్, అయినాల జయసుధ జైపాల్ రెడ్డి,స్థానిక నేతలు కొత్త లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొత్త సురేందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి తదితర గ్రామస్తులు, మహిళలు అధిక అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇండిగోలో కొనసాగుతున్న సంక్షోభం






- **ప్రయాణికుల అవస్థలు**
- **హైదరాబాద్ నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన 40 కి పైగా విమానాల రద్దు**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి):** ఇండిగో ఎయిర్ లైన్స్ లో కొనసాగుతున్న అంతర్గత సంక్షోభం ప్రయాణికులకు కష్టాలు తెచ్చిపెడుతోంది. దేశవ్యాప్తంగా వందలాది సంఖ్యలో విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. గురువారం నాడు హైదరాబాద్ నుండి దేశంలోని వివిధ ప్రధాన నగరాలకు వెళ్లాల్సిన దాదాపు 40 విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్ట్ వర్గాలు ప్రకటించాయి. మరోవైపు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి హైదరాబాద్ కు రావాల్సిన 40 కి పైగా విమాన సర్వీసులు సైతం రద్దు అయినట్లు అధికారులు ప్రకటించారు. ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థలు గత కొన్ని రోజులుగా అంతర్గత సంక్షోభం కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీంతో గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఆ సంస్థకు చెందిన వందలాది విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. పదుల సంఖ్యలో విమానాలు రద్దు అవుతుండడంతో హైదరాబాదు నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి ముందుగానే ప్రయాణ టికెట్లు బుక్ చేసుకున్న తమకు ఇండిగో ఎయిర్ లైన్స్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ సంక్షోభం ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుందో స్పష్టత రావడం లేదు. మరోవైపు ఇండిగో ఎయిర్ లైన్స్ లో కొనసాగుతున్న అంతర్గత సంక్షోభం కారణంగా శంషాబాద్ విమానాశ్రయం సహా దేశ వ్యాప్తంగా ప్రధాన విమానాశ్రయాల్లో ఎక్కడికక్కడ ఇండిగో విమాన సర్వీసులు నిలిచిపోయాయి. గురువారం నాడు విమాన సర్వీసుల రద్దు నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో అప్రమత్తమైన అధికారులు..... ఎప్పటికప్పుడు ఇండిగో ఎయిర్ లైన్స్ విమానాల రాకపోకలకు సంబంధించి ప్రయాణికులకు సందేశాలు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నారు. విమాన సర్వీసులు రద్దు అవుతుండడంతో ప్రయాణికులకు సర్ది చెప్పలేక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

## ' రైతులకు మెరుగైన సేవలందించాలి '

- **టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) :** రైతులకు మెరుగైన సేవలను అందించాలని రాష్ట్ర టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ మునిసిపాలిటీ పరిధిలోని కోహెడలోని వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం వ్యక్తిగతంగా ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ... కొనుగోలు ప్రక్రియ సజావుగా అందుబాటులో ఉండే విధంగా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల శ్రమకు తగిన రీతిలో కనీస మద్దతు ధర అందేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులకు మెరుగైన సేవలను అందించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్లు కొత్త రాంరెడ్డి, సామ సంజీవ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# షార్జా - హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు

- **విమానం అత్యవసరంగా అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ కు మళ్లింపు**
- **విమానంలో 149 మంది ప్రయాణికులు**
- **అహ్మదాబాద్ లో భద్రతా సిబ్బంది విస్తృత సోదాల అనంతరం సాయంత్రం 3 గంటలకు శంషాబాద్ కు చేరిన విమానం**




**రాజేంద్రనగర్,డిసెంబర్ 4 (నగరనిజం ప్రతినిధి):** షార్జా నుండి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి మరోసారి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో విమానాన్ని అత్యవసరంగా గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు కు మళ్లించి ల్యాండింగ్ చేశారు. ఈ ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో మరోసారి కలకలం రేపింది. ఎయిర్ పోర్టు వర్గాల కథనం ప్రకారం.... గురువారం నాడు షార్జా నుండి హైదరాబాద్ బయలుదేరిన ఇండిగో విమానం (6ఇ 58) విమానానికి బాంబు పెట్టినట్లుగా గుర్తుతెలియని అగంతకుడు మెయిల్ సందేశం పంపాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు.... విమానాన్ని గుజరాత్ లోని అహ్మదాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఈ మేరకు అప్రమత్తమైన అహ్మదాబాద్ సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది.... విమానంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. విమానాన్ని అహ్మదాబాద్ కు మళ్లించడంతో అందులో ప్రయాణిస్తున్న 149 మంది ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. మరోవైపు బాంబు బెదిరింపు మెయిల్ సందేశంతో శంషాబాద్ విమానాశ్రయంలో సైతం అలజడి రేగింది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది.... విమానాశ్రయాన్ని జల్లెడ పట్టారు. కేంద్ర నిఘా వర్గాల అత్యధికలతో శంషాబాద్ ఎయిర్పోర్టులో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. అయితే విస్తృత సోదాల అనంతరం బాంబు బెదిరింపు వట్టిదేనని భద్రతా సిబ్బంది ప్రకటించారు. ఈ నేపథ్యంలో విస్తృత సోదాల అనంతరం అహ్మదాబాద్ నుండి టేకాఫ్ తీసుకున్న షార్జా విమానం....గురువారం సాయంత్రం 3 గంటలకు శంషాబాద్ విమానాశ్రయంలో సేఫ్ గా ల్యాండ్ అయింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# కప్పపహాడ్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా జంగిలి శివకుమార్ నామినేషన్

- **ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి, సంక్షేమానికి కృషి**
- **నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తా**
- **గ్రామ అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయం**
- **కప్పపహాడ్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జంగిలి శివకుమార్**




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 4 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా జంగిలి శివకుమార్ గురువారం చర్లపటేల్ గూడలో రిటర్నింగ్ అధికారుల సమక్షంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా జంగిలి శివకుమార్ మాట్లాడుతూ... కప్పపహాడ్ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని, యువతను ప్రోత్సహించాలని కోరారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే యువనాయకుడిని సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE